

# అనుబంధం

**- దానం శివప్రసాదరావు**

**"మ్యావ్, మ్యావ్, మ్యావ్"**

**వెంటనే మెలకువ వచ్చింది. గడియారం కేసి చూశాను. పదకొండున్నర దాటింది. ఆ అరుపులో బాధ, ఏడుపు మిళితమై ఉన్నాయి. స్పష్టంగా తోస్తోంది నాకు.**

"ఎక్కడ్రా పిల్లలు? ఏం చేశావురా? ఒరే! బండ బారిన గుండెతో సుఖంగా నిద్రపోతున్నావురా? నిగ్గ దీస్తూ ప్రశ్నిస్తున్నట్లుగా ఉన్నాయి ఆ అరుపులు. నిద్రపట్టి ఓ అరగంట కూడా కాలేదు. లేచి సిగరెట్ వెల్గించాను. గ్రిల్‌లోంచి లోపలకి దూకింది పిల్లి. చూస్తూ ఉన్నాను. చూస్తేనే పారిపోయే పిల్లి ధైర్యంగా నా ముందునుంచే లోనికి వెళ్ళింది.

డబుల్ కాట్ క్రిందికి వెళ్ళింది. నాలుగు మూలలూ తిరిగింది. అరుస్తూనే ఉంది.

సిగరెట్ తాగుతూ నిలబడ్డాను. నాకేసి చూసింది. చీకట్లో దాని కళ్ళు మెరిసిపోతున్నాయి. కాలయముడిలా కన్పిస్తున్నానేమో మరి!

కావచ్చు. అందులో తప్పేమీలేదు.

ఇది మూడో రోజు సరిగ్గా. దానికి మనశ్శాంతి లేదు. నాకూ మనశ్శాంతి లేదు. నాకూ సరిగ్గా నిద్రపట్టడం లేదు. నిద్రలో కూడా దాని అరుపులే విన్పిస్తున్నట్లుగా ఉంటోంది. దాని అరుపులు గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నాయి.

నాకు తెలుసు మరో రెండు గంటలు నిద్ర ఉండదు.

ఈసారి నన్ను చూసి కూడా పరుగెత్తలేదు. అడుగులో అడుగులేస్తూ నా ఉనికినే గుర్తించనట్లుగా నా ముందు నుంచే నడిచి వెళ్లింది. డాబా మెట్ల మీద కూచుంది. మ్యావ్... మ్యావ్... మ్యావ్... రోధన మొదలైంది.

సిగరెట్ దానిపైకే విసిరేసాను. దాని పక్కనే పడింది. గోడకు తగిలింది. నిప్పు రవ్వలకు అది అదరలేదు. బెదిరి పక్కకు పోలేదు.

చిన్న ప్రాణి, దొంగతనంగా స్టౌ మీద పాలు త్రాగుతూ తలుపు సవ్వడి, నా పాదాల సవ్వడి వింటేనే అంత దూరానికి పారిపొయ్యే పిరికి జంతువు.

ఇప్పుడెంత ధైర్యం! నిజానికి నేనే భయపడుతున్నానా? దాన్ని తరిమికొట్టినా వెంటనే వస్తోంది. రాత్రిళ్ళు నిద్ర లేకుండా చేస్తోంది.

ఉదయాన్నే దాని అరుపులే నాకు

సుప్రభాత గీతికలు! దాని ధ్యాసే! దాని ఊసే!! కొట్టలేను.. చంపలేను.. చూడలేను... ఏమీ చేయలేను.. ఏమిటీ వింత పరిస్థితి? ఇదేమిటి ఇలా ఆలోచిస్తున్నాను? వేరే పనిచేస్తున్నా, ఎక్కడికైనా వెళ్ళినా ఇదే ధ్యాస! ఎవరికైనా చెప్పుకుంటే నన్ను చూసి నవ్వుతారేమో! ఇదేదో 'పిల్లి గొడవలే రోజూ' అంటూ చాటుగా నవ్వు కుంటారేమో!


"టీ.వీ. చూస్తున్నా, చదువుకుంటున్నా, మాట్లాడుతున్నా దీనిపై ధ్యాస ఏమాత్రం పోవడం లేదు. పైగా దాని అరుపులే చెవుల్లో గింగిర్లు తిరుగుతున్నాయి.

ఈ అల్ప ప్రాణి నన్ను ఎంతగా వేధిస్తోంది!

పక్క కుదర్టం లేదు ఎంతసేపటికీ! దాని అరుపులు వినబడ్డం లేదు. అలా అని అది వెళ్ళిపోయిందని ఏమాత్రం అనుకోకూడదు. అది అవివేకమే. నిద్ర పట్టే వరకు అది రాక పోతే బాగుండు! డాబా మెట్లకేసి చూసాను. అది లేదు. సందు వైపుకెళ్ళి ఉంటుందిలే! అని సమాధానపరచుకున్నాను. కళ్ళు మూసుకు న్నాను. నిద్ర రావడం లేదు... గతం రోజు జరిగింది మస్తిష్కంలో కదలాడుతూ ఉంది..

❄ ❄ ❄

## గణతంత్ర స్వరాజ్యం



సర్వసత్తాక గణతంత్ర స్వరాజ్యం!
సర్వం స్వాహా చేసే సమూహాల
భోజ్యం
సగర్వంగా 'అవనీతి' కొలువున్నతీరు
మహాపర్వంగా సాగుతున్న 'స్కాముల'
జోరు
నిగర్వి సామాన్యుని బ్రతుకే ఒక
బజారు
హిందువుగా బ్రతకాలంటేనే బేజారు
నీతి, నిజాయితీ అన్నావా నీ పని
గోవిందా!
ఆచరణ అవసరంలేని
నీతులెన్నయినా చెప్పు
ఆహా! ఓహో! అంటారు
ఆబాలగోపాలం
సంచులు నింపుకో, నేతల
సన్నిహితం పెంచుకో
ఏదో ఒక పదవిని కాదనక అందుకో
అదే నీ పాలిట ఒక 'శమంతక మణి'
'సునామీలు' ఎన్ని వచ్చినా నిన్నేం
చేయవు
అంతో ఇంతో సొమ్ములు నీ
ముందుంచుతాయ్
విపరీతాలు ఉపద్రవాల తాకిడి
దారిద్ర్య తీరాన్న వున్నవారికేగానీ
కండబలం, ధనబలం, పదవిబలం
గలవార్కి
ఏమీ చెయ్యవని తెలిసింది జగతికి
ఎంతయినా సర్వసత్తాక గణతంత్ర
రాజ్య పౌరుడివి కదా! అందుకో
అభినందన

– జె. గాయత్రి

ఆ సాయంత్రం ఇంటికొచ్చాను. మా 'విహారి' గాడు ఎదురొచ్చి "డాడీ... పిల్లి మనింట్లో మూడు కూనల్ని పెట్టింది చూడు" అన్నాడు.

డబుల్ కాట్ కింద పుస్తకాల పెద్ద అట్టపెట్టె ఉంది. తల్లి లేదు. ఎటో వెళ్ళిపోయింది. అట్ట పెట్టెను ఇవతలకు లాగాను. మూడు కూనలు. ఇంకా కళ్ళు తెరవని కూనలు. చిన్నగా కీచు కీచుమని అరుస్తున్నాయి.

ఒకదానిపై ఒకటి పడుకొని ఉన్నాయి. అసహ్యమనిపించింది నాకు. ఎప్పుడో విన్న మాట గుర్తొచ్చి మా వాడితో యధాలాపంగా అన్నాను. "ఏడిళ్ళు త్రిప్పుతుందట పిల్లి తన పిల్లల్ని! అదే తీసుకెళ్తుందిలే!" అన్నాను.

ఆ రాత్రి మంచం క్రింద వాటి అరుపులు. తల్లి పిల్లి అరుపులు. పరమ ఎలర్జీగా తోచాయి నాకు. 'చీదర'గా తోచింది.

ఏదో అదొక రకమైన 'వాసన' గూడా అన్పించింది.

తెల్లారింది. యధాప్రకారం వాకింగ్‌కు వెళ్లి వచ్చాను. రాగానే మా వాణ్ణి అడిగాను. "పిల్లల్ని తీస్కెళ్ళిందా?" అని.

"లేదు" అంటూ పుస్తకాల సంచిని సైకిల్‌పై సర్దుకొని ట్యూషన్‌కు వెళ్ళాడు.

"ఆ గదిలోకి వెళ్ళాలంటేనే 'చీదర'గా ఉంది పాడు!" అంది మా శ్రీమతి వంట గదిలో నాకు క్యారేజీ సర్దుతూ. ఏడింటికే బైట పడాలి ఉద్యోగానికి రోజూ.

"చూడూ! పిల్లులు-కుక్కలు, బల్లులు, కాకులు, పిచ్చుకలు మనతో సహజీవనం చేసేవే. ఒకట్రెండు రోజులుంటే వాటి మానాన అవే పోతాయ్".

"ఏం పాడో! ఆ గదిలోకి అడుగేయాలం టేనే ఎలర్జీగా ఉంది" విసుక్కుంటూ అంది. నేను ఆ మాట అన్నానే గానీ నాకూ కాస్తంత ఇబ్బందిగానే తోచింది.

ఉన్నవే మూడు గదులు మరి.

"ఓ ముద్ద అన్నం ఉంటే పెట్టు తల్లీ" బైట అడుక్కు తినే ఓ పిల్లవాడి కేక విన్పించింది. తటుక్కున ఓ ఐడియా మెరిసింది నా బుర్రలో. బైట గేటు తీసాను.

ఓ ఆరేళ్ళ పిల్లవాడు గిన్నె చేతిలో పట్టు కుని, అంతలోనే వాడి జతగాడు మరొకడు వచ్చాడు.

"ఒరే! మీకు అన్నం పెట్టిస్తాన్లేగానీ! ఇలా రండి!" లోపలికి పిలిచాను.

భయం భయంగా వచ్చారు.

"ఒరే! పిల్లి పిల్లల్ని తీస్కెళ్తారా? మూడు పిల్లలు! పెంచుకుంటారా?" అన్నాను.

"ఓ... తీస్కెళ్తాం. పెంచుకుంటాం" ముక్త కంఠంతో అన్నారు.

చెరొక వైపున అట్టపెట్టెను మోసుకుంటూ తీస్కెళ్ళిపోయారు.

మా ఇంటికి కొంచెం దూరంలోనే చంద్ర వంక నది ఒడ్డు. ఆ ఒడ్డున్నే సవరాలు కట్టు కుంటూ, చిలక ప్రశ్నలు, పని పాటలు చేసు కునే వాళ్ళ పిల్లలు వీళ్ళు. పగలంతా ఏవేవో పన్లకు, పక్షుల పెంపకాలు, పొలం కాపలాలు చేస్తారు. ఇంకో మాటలో చెప్పాలంటే సంచార జాతులు.

ఓ పెద్ద భార తొలిగిపోయినట్టుగా ఫీల య్యాను. ఉద్యోగానికి వెళ్ళిపోయాను. నిజం చెప్పొద్దూ! నాదో విచిత్ర మనస్తత్వం. ఇంట్లో ఏ చిన్న పనైనా, సమస్య వచ్చినా దాన్ని గురించే పదే పదే ఆలోచిస్తాను. తేలిగ్గా తీసుకోను.

అసలు కథ అక్కణ్ణుంచే ప్రారంభమైంది :

మధ్యాహ్నం 'లంచ్' పూర్తి చేసుకొని అల వాటు ప్రకారం ఇంటికి ఓసారి ఫోన్ చేశాను. గుక్క త్రిప్పుకోకుండా మా శ్రీమతి పాఠం చెప్పినట్లు చెప్పింది. జరిగిందేమంటే...

'పిల్లి పిల్లల్ని పెంచుకుంటాం' అంటూ

# ప్రపంచంలోనే పెద్ద లోహ విహంగం!




***యూరప్‌కు చెందిన ఎయిర్‌బస్ నిర్మాణ సంస్థ రూపొందించిన 'ఎ 380 సూపర్ జంబో' లోహ విహంగమిది. వచ్చే సంవత్సరంలో ప్రారంభించబోతున్న ఈ విమానాన్ని ఇటీవల ప్రదర్శించిన దృశ్యమిది. దాదాపు 28 కోట్ల డాలర్లు (1260 కోట్ల రూపాయలు) వ్యయంతో రూపొందించిన ఈ డబుల్ డెక్కర్ విమానంలో 840 మంది ఒకేసారి ప్రయాణించవచ్చు. 'ఎ 380 ఎయిర్ జంబో'నే ప్రపంచంలోకెల్లా అతి పెద్ద విమానం. దీని తోక ఏడంతస్థుల భవంతి అంత ఎత్తున ఉంటుంది. ఇందులో బోయింగ్ కన్నా 35 శాతం ఎక్కువ సీట్లు, 49 శాతం విశాలత కల్గి ఉంటుంది. దీని రేంజి 14,800 కి.మీ.***

తీస్కెళ్లిన పిల్లలు, మరో ఇద్దరు పెద్దవాళ్ళను, ఓ 'వల'ను ఓ 'బోను'ను తీసుకు వచ్చారు. ఆ బోన్లో మూడు పిల్లలు ఉన్నాయి. 'అమ్మో... తల్లి లేకపోతే చచ్చిపోతాయి. ఇంకా కళ్ళు తెరవని కూనలు! అన్నం మెతుకులు వేసినా తినవు. తల్లి వస్తుంది. దాన్ని కూడా పట్టుకెళ్తాం" అంటూ ఇంటి వసారాలో బైఠాయించారు. సుమారు రెండు గంటల పాటు 'సందు' వైపు ఓ వల కట్టి ఉంచారు. 'బోను' మధ్య గదిలో టీ.వీ. స్టాండు ప్రక్కనే ఉంచారు.

ఎట్నుంచి వచ్చిందో 'తల్లి పిల్లి' వచ్చింది. బోనులో ఉన్న తన పిల్లల్లో ఒక పిల్లను అత్యంత చాకచక్యంతో తీసుకెళ్ళి ఎక్కడో అటకమీద ఉంచింది. మరో గంట గడిచింది. ఎంతకూ రాదు. మా శ్రీమతికి విసుగని పించింది. ఇంట్లో పని అంతా వదలుకొని ఈ నిరీక్షణలో పాలు పంచుకుంది.

"తల్లి వస్తే.... నేను చెప్తాన్లే కానీ! ఇక మీరు వెళ్ళండి!" అంటూ వారిని పంపించి వేసింది. ప్రక్కిళ్ళ వారికి ఇదొక వినోదమైంది.

బోను, వల ఆ రెండు పిల్లల్ని తీస్కెళ్ళారు.

గమ్మత్తేమిటంటే ఒక్క పిల్లను నోట కరచుకొని ఎటో వెళ్ళిపోయింది తల్లి పిల్లి.

ఇక గంట గంటకోసారి అడుక్కునే పిల్లలు రావడం "తల్లొచ్చిందా... తల్లొచ్చిందా?" అడగ డం మొదలైంది.

ఇదొక విసుగ్గా మారిపోయింది. ఈ లోపు ఇరుగు పొరుగువారు "అయ్యో! అనవస రంగా ఆ రెండు కూనల్ని వాళ్ళకిచ్చివేసారే! ఇక్కడే ఉంచితే తల్లి ఏదో ఒక టైంలో పట్టుకెళ్ళి పోయేదే కదా!" అంటూ సలహాలు ప్రారంభ మయ్యాయి. మావాడు వాళ్ళమ్మను ఏడిపించ డం మొదలెట్టాడు.

"అమ్మో... తల్లీ పిల్లల్ని వేరు చేశారు. పిల్లి పాపం మహా పాపం" అంటూ ఉడికించడం మొదలెట్టాడు.

ఇదే ఆ పూట జరిగిన విషయం. సాయం త్రానికి ఇంటికి చేరుకున్నాను. ఆ సాయంత్రం నవ్వుకుంటూ మా మిత్రుడు 'వలి'తో ఈ తల నొప్పి గురించి చెప్పాను.

"అరె! ఆ పిల్లుల్ని బతకనిస్తారా? కొంత మంది పిల్లులను తినేస్తారు తెల్సా!" అన్నాడు. అయినా అంత చిన్న పిల్లుల్ని ఏం చెయ్యక పోవచ్చులే!" అన్నాడు.

ఇంటికి వచ్చాను. నేను రావడం... తల్లి పిల్లి 'మ్యావ్' అంటూ ఇంట్లోకి రావడం ఒకే సారి జరిగాయి. సాయంత్రం ఏడు గంట లైంది.

పొడుగాటి కర్ర పుచ్చుకొని తరిమాను పిల్లిని. అంత దూరానికి పోయింది. ఇటు మెట్ల వైపు అదిలిస్తే అటు సందు వైపుకు, అటు సందు వైపు అదిలిస్తే ఇటు మెట్ల వైపుకు రావడం... ఒకటే [illegible]. ఆ అరుపులో ఎంతో వేదన! పిల్లల కోసం ఆరాటం! ప్రస్ఫుటంగా తోస్తోంది ఎవరికైనా. ఆ ఒక్క పిల్లను ఎక్కడో వేరే చోట ఉంచి... మిగిలిన రెండు కూనల కోసం ఆరాటపడసాగింది. రాత్రి పన్నెండింటి వరకు అరుస్తూనే ఉంది. పొడ వాటి 'కర్ర' దగ్గర ఉంచుకున్నాను మంచం క్రింద.

తెల్లారింది.... మ్యావ్... మ్యావ్... మొద లైంది.

వాకింగ్‌కు వెళ్ళేటప్పుడు శ్రీమతికి చెప్పాను. "చూడు ఆ అడుక్కునే పిల్లలు ఈ పూట వస్తే ఆ రెండు పిల్లి పిల్లల్ని తీసుకు రమ్మను! తల్లి వస్తుంది! ఏదో సమయంలో తీస్కెళ్తుంది" అన్నాను.

ఇంటి పక్క వాళ్లకు సైతం పిల్లి అరుపులు రాత్రివేళ తలనొప్పిగా పరిణమించాయి.

చిన్న ప్రాణి! ఎంత సమస్యగా మారింది!!

ఆ మాట మా ఆవిడతో అన్నానే గానీ ఆ రెండు కూనల్ని గురించే నా ఆలోచన! తల్లికి దూరమై రెండ్రోజులు గడిచాయి. బ్రతికు న్నాయా? లేకుంటే 'వలి' అన్నట్లు...? ఆరోజు ఆఫీసు కెళ్ళినా ఇదే ఆలోచన!

రోజూ అడుక్కునే పిల్లలు ఆ రోజున రాలేదు. మధ్యలో రెండుసార్లు ఫోన్ చేసి అడిగాను మా శ్రీమతిని. ఆ పిల్లలు ఇవాళ అసలు రాలేదు! రోజూ వచ్చేవాళ్ళు... ఈ రోజెందుకు రాలేదు. తల్లి మాత్రం వచ్చి

పోతూనే ఉంది. అరుస్తూనే ఉంది. ఒకవేళ అడుక్కునే పిల్లలు వచ్చినా 'తల్లి' వస్తున్నదని చెప్పదల్చుకోలేదు. దాన్నేమి చేస్తారో అన్న భయం కొద్దీ.

ఆ సాయంత్రం ఐదింటికే ఇంటికొచ్చాను. కుర్చీలో కూర్చుని 'టీ' తాగుతుండగా 'మ్యావ్' అంటూ మేడ మెట్లపై ప్రత్యక్షమైంది.

"తల్లి ప్రేమ ఎరగని దౌర్భాగ్యుడా!... ఎక్కడా నా పిల్లలు!" అంటూ శాపాలు పెడ్తున్నట్టుగా ఉన్నాయి దాని అరుపులు. "ఇదుగో ఇదే గోల పొద్దుట్నుంచి" అంది మా ఆవిడ. లేచి బజారుకు వెళ్ళాను. స్నేహితులతో పిచ్చా పాటి మాట్లాడుతున్నా ఇదే ఆలోచన.

తల్లి ప్రేమ... పసిబిడ్డలకు తల్లి అవసరం, మనుషులకే కాదు. క్రిమికీటకాదుల్లో, పశు పక్ష్యాదుల్లో కూడా ఒక్కటే కదా. నా బుద్ధి ఏమైంది? పైగా చదువుకున్న వాణ్ణి. అంతో, ఇంతో జ్ఞానం ఉన్నవాణ్ణి. పైగా కాస్తో కూస్తో రచనా వ్యాసంగం కూడా గల్గిన వాణ్ణి!

ఈ మాత్రం గ్రహించలేకపోయానే. ఏది నాలో జీవుల పట్ల ఆదరం! ఆలోచన! వాటికి మేలు చేయకపోగా తల్లీ బిడ్డలను వేరు చేసే 'కుసంస్కారి' నయ్యానా?" అడుక్కు తినే ఆ పిల్లలు ఎక్కడుంటారో? వాళ్ళను వెతుక్కుంటూ ఎక్కడికని వెళ్ళాలి? ఎవరితోనన్నా చెప్దామంటే నవ్వుకుంటారు. కొంపదీసి ఆ కూనలు... కళ్ళు తెరవని ఆ చిన్న ప్రాణులు 'హరీ' అన్నాయేమో! గుడిసెల్లో, గుడారాల్లో, చెట్ల క్రిందా, పుట్టల మాటునా వాటిని ఉంచితే ఏ కుక్కలు నోట కరుచుకొని పొట్టన పెట్టుకున్నాయో మరి! లేదా దేశ దిమ్మరులుగా ఉండే ఆ కుటుంబాలు ఏ చోటుకు వెళ్ళిపోయారో...? రోజూ అన్నం అడుక్కునే పిల్లలు ఈ రోజెందుకు రాలేదు?

ఈ పిల్లి గోల వదిలేదెలా? ఖచ్చితంగా ఇంట్లోకి వస్తుంది. రాత్రికి నిద్రపోనీయదు.

పిల్లలపై మమకారం ఒక్క పట్టాన పోదుగా! కనీసం ఓ వారం రోజులన్నా అలా వచ్చి అరుస్తూనే ఉంటుంది. 'అది' ఏదో ఒక నిర్ధారణకు వచ్చేదాక, తీస్కెళ్ళిన ఆ ఒక్క పిల్లను ఎక్కడ పెట్టుకుంది?

ఈ వింత సమస్య ఇలా పట్టుకుందేమిటి? ఈ ఆలోచనల భారం ఇదేమిటి? ఇల్లు చేరాను.

"డాడీ... ఇవిగో పిల్లల్ని తీసుకొచ్చి ఇచ్చారు" పెద్దగా అరిచాడు మా 'విహారి'.

ఒక్కసారిగా పెనుభారం మనసులో నుండి క్షణకాలంలో మాయమైపోయింది. పోయిందనుకున్న పెన్నిధి వచ్చి వాలిందనిపించింది.

## అమీర్-పద్మలక్ష్మిల సినిమా!



వివాదాస్పద రచయిత సల్మాన్ రష్దీ, తన భార్య, ప్రముఖ మోడల్ పద్మలక్ష్మి, అమీర్‌ఖాన్‌లను పెట్టి హిందీలో ఓ సినిమా నిర్మించబోతున్నాడు. భారతదేశంలో సంచలనం సృష్టించిన ఓ వివాదాస్పద అంశం ఆధారంగా ఈ సినిమాని నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మధ్యలో ఈ చిత్రం ప్రారంభమవుతోందట!

ముక్కాలు పీట వెల్లకిలా వేసి ఓ గోనెసంచి వేసి దానిపై ఉన్నాయి రెండు కూనలు! ప్రాణాలతో ఉన్నాయి. అసలే చలికాలం సాయంత్రం. ఒకదానిపై ఒకటి ముడుచుకుని పడుకున్నాయి.

వాటి ముందు చిన్న గిన్నెలో పాలుపోసి ఉంచింది మా శ్రీమతి. అమ్మయ్య! ఇంటికి చేరాయి! అది చాలు! అడుక్కునే పిల్లలు వాటిని క్షేమంగా తీసుకొచ్చి ఇచ్చినందుకు మనసులోనే అభినందనలు తెలియచేసుకున్నాను.

ఇక ఏదో ఒక సమయంలో తల్లి వచ్చి తీస్కెళ్ళిపోతుంది. 'చలి' బాగా ఉంటుందని లోపల వసారాలో ఉంచాను వాటిని. 'ఎలర్జీ'గా ఏమాత్రం అన్పించలేదు.

ఆశ్చర్యం! అంతదాకా ఇంటి చుట్టూ తిరిగిన తల్లి ఆ పూట రాలేదు. ఎక్కడైనా 'మ్యావ్' అన్న శబ్దం విన్పిస్తుందేమోనన్నట్టుగా చూశాం. చెవులు రిక్కించాం.

మళ్ళా ఇదేమిటి? "ఏదీ తల్లి పిల్లి? ఎటైనా పోయిందా? ఇక్కడ తన కూనలు లేవనుకొని నిర్ధారించుకుందా? ఇందాక సాయంత్రం వరకూ ఇక్కడే ఉందిగా...."

రాత్రి పదకొండైంది. తల్లి అరుపు వినరాదు. మెట్లెక్కి చూశాను. సందులో చూశాను. ఎక్కడా అలికిడి లేదు.

"తల్లి రాకపోయినా వాటిని పెంచుదాం" అన్న నిర్ణయానికి వచ్చాను. ఏదైనా ఈ రాత్రి నుంచీ నాకు అలజడి ఉండదు. మనస్సులో భారం ఉండదు. తల్లి వస్తే... కూనల్ని చూసుకుంటుంది తీస్కెళ్ళిపోతుంది. తల్లి రాకపోయినా కళ్ళు తెరవని ఈ కూనల్ని ఇంట్లోనే ఉంచి చూస్తాను. కాస్తంత తిరిగే 'స్పృహ' వాటికొస్తే ఎటో ఓ వైపు వెళ్ళిపోతాయి.

హాయిగా నిద్ర పట్టింది మూడో రాజు రాత్రి.

తెల్లారాక చూసాను. రెండు కూనలు లేవు. "తల్లి తీస్కెళ్ళింది... రాత్రి దాని అరుపులు విన్నాను. నడి ఝాము దాటాక వచ్చింది. నేను చూశాను" అంది మా ఆవిడ కాఫీ కప్పుతో వంటింట్లోంచి వస్తూ. అసలైన మానసిక ప్రశాంతతకు అద్దం పట్టే క్షణాలు అవి. ❋

